TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 282 | సోమవారం జూన్ 16 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

## ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం





హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్లు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, 2లో..

### సీఎం రేవంత్‌రెడ్డితో కేంద్రమంత్రి జయంత్ చౌదరి భేటీ



2లో

### కిషన్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ బర్త్‌డే విషెస్



దిల్లీ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కిషన్‌రెడ్డి కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకుడని కొనియాడారు. బొగ్గు, గనుల రంగాన్ని ఆయన బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశ స్వయం సమృద్ధికి ఇది ఎంతో ముఖ్యమని వివరించారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

### నీట్‌లో మంచి ర్యాంకు రాలేదని యువతి ఆత్మహత్య

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం నారాయణపూర్ తండాలో విషాదం చోటు చేసుకుంది. నీట్‌లో మంచి ర్యాంకు రాలేదని యువతి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.



మిగతాది 2లో

### బనకచర్ల .. రాజకీయాలకు తావులేకుండా కృషి చేస్తే తోడుగా ఉంటాం: హరీశ్‌రావు

గోదావరి-బనకచర్లపై అపెక్స్‌కౌన్సిల్ సమావేశమయ్యేలా చూడాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు కోరారు.



మిగతాది 2లో

# నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్: మంత్రి పొంగులేటి

ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.




సోమవారం క్యాబినెట్ సమావేశం తర్వాత ఎన్నికల తేదీపై స్పష్టత.
తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు.
స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉంది, కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి.
గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక.



ఖమ్మం: ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు.

మిగతాది 2లో

### బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు?



మిగతాది 2లో

స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని ప్రకటించడం బీసీలకు చేస్తున్న అన్యాయమని భారాస నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.

### ఇండియాలో లిక్కర్ తాగే టాప్ 10 రాష్ట్రాలు ఇవే..

తెలంగాణ ఎన్నో స్థానంలో ఉందంటే...




భారతదేశంలో దాదాపు 16కోట్ల మంది మద్యం సేవిస్తున్నారు. ఇందులో ఇందులో 6 కోట్ల మంది మద్యానికి బానిసలుగా మారారని ఓ నివేదిక ద్వారా తెలుస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం మద్యం సేవించే వారిలో . పురుషులు .. స్త్రీలు కూడా ఉన్నారు. వీరి వయస్సు 18 నుంచి 49 ఏళ్ల మధ్య ఉంటుందని నివేదికద్వారా తెలుస్తుంది. తెలంగాణ రెండో స్థానంలో ఉండగా మొదటి స్థానంలో అరుణాచల్ ప్రదేశ్.. పదో స్థానంలో మేఘాలయ ఉంది.

# సంపాదకీయం

## సింధు జీవధార సమరాయుధమా

ఒక దేశం యుద్ధంలో ఉన్నప్పుడు ఆ దేశ ప్రజలు, నాయకులు శత్రుదేశానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రకటనలు చేస్తారు. అవి ఆచరణ సాధ్యంకాకున్నా సరే. కానీ, బాధ్యతాయుతమైన నాయకులు ఆ ప్రకటనలను పదేపదే పునరుద్ఘాటిస్తే దేశ ప్రయోజనాల దృష్ట్యా వాటిని నిశితంగా పరిశీలించవలసి ఉన్నది. సింధు నదీజలాల ఒప్పందం (ఇండస్ వాటర్ ట్రీటీ- ఐడబ్ల్యుటి) విషయంలో అటువంటి పరిస్థితే ఇప్పుడు భారత్‌కు తటస్థించింది. సింధు నదీజలాల ఒప్పందం గురించి రాజకీయవేత్తలు ఇప్పుడు ఏమి మాట్లాడుతున్నప్పటికీ అది కాల పరీక్షకు నిలిచింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య మూడు యుద్ధాలు జరిగినా వాటి ప్రభావం దాని అమలుపై పడలేదు. ఆ ఒప్పందాన్ని చారిత్రక తప్పిదంగా కొందరు ఘోషిస్తున్నారు. ఇది వివేకవంతమైన అభిప్రాయం కాదు. అంతకంటే మెరుగైన, ఉభయత్రా మేలైన ఒప్పందం ఇప్పుడు సాధ్యంకాదు. ఇరుగు పొరుగు దేశాలతో ఉమ్మడి నదీ పరీవాహక ప్రాంతాలున్న దేశం భారత్ మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా కనీసం 286 నదీ పరీవాహక ప్రాంతాలను ఒకటి కంటే ఎక్కువ దేశాలు కలిగి ఉన్నాయి. 150కి పైగా దేశాలు వివిధ నదీ పరీవాహక ప్రాంతాలను పంచుకుంటున్నాయి. రాజకీయ సరిహద్దులను అధిగమించే నదీ పరీవాహక ప్రాంతాలు ప్రపంచ భూ విస్తీరణంలో 42 శాతంగా ఉన్నాయి. ఈ పరీవాహక ప్రాంతాలలో 300 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ రివర్ బేసిన్‌ల నిర్వహణ, యాజమాన్యం వివిధ ఒప్పందాలకు అనుగుణంగా జరుగుతోంది. మన దేశం వివిధ నదీ పరీవాహక ప్రాతాలను డజన్‌కు పైగా దేశాలతో పంచుకుంటున్నది. ఆయా ప్రాంతాలకు భారత్ ఎగువ దేశంగాను, దిగువ దేశంగాను ఉన్నది. నదీజలాల పంపకానికి సంబంధించి అనేక అంతర్జాతీయ ఒప్పందాలు, మార్గదర్శక సూత్రాలు, చారిత్రక రివాజులు ఉన్నాయి. ప్రపంచ అగ్రరాజ్యంగా ప్రభవించాలని ఆకాంక్షిస్తున్న భారత్ వాటన్నిటినీ గౌరవించవలసి ఉన్నది. అది అనివార్యం. నీరు, ప్రాదేశిక హక్కులు ఉన్న భూమి కాదు. నది సదా దిగువకే ప్రవహిస్తుంది. వివిధ చట్టాల ప్రకారం నీటి నిర్వహణ, యాజమాన్యం ఉంటుంది. ఇది ఎవరూ కొట్టివేయలేని సత్యం.

నదీ పరివాహక ప్రాంతాలకు సంబంధించిన ఒప్పందాలలో సింధు నదీజలాల ఒప్పందం (ఐడబ్ల్యుటి) కొంతమేరకు భిన్నమైనది. 1947లో దేశ విభజన కాలం నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య అపరిష్కృతంగా ఉన్న వివాదాన్ని సింధు ఒప్పందం ఒక కొలిక్కి తీసుకువచ్చింది. ప్రపంచవ్యాప్తంగా చాలా నదీ పరీవాహక ప్రాంతాల ఒప్పందాలు నదీజలాల పంపకానికి సంబంధించినవి కాగా ఐడబ్ల్యుటి నదుల విభజనకు సంబంధించినది. ఈ ఒప్పందం సమకూర్చిన ఏర్పాటును భారత్ స్వయంగా కోరుకున్నదే. ఇటువంటి ఏర్పాటుకు భారత్ 1954లో సానుకూలత చూపగా పాకిస్థాన్ దాన్ని అంగీకరించేందుకు చాలా సంవత్సరాలు తీసుకున్నది. ఐడబ్ల్యుటి కింద సింధు నదీ వ్యవస్థను పశ్చిమ, తూర్పు నదులుగా విభజించారు. పశ్చిమ నదులు అయిన జీలమ్, చీనాబ్, ఇండస్‌ను పాకిస్థాన్‌కు కేటాయించారు. తన భూభాగాల గుండా ప్రవహించే ఈ నదుల నీటిని భారత్ చాలా పరిమితంగా మాత్రమే వినియోగించుకోవలసి ఉన్నది. ఆ నదులలో మొత్తం ప్రవాహ పరిమాణంలో ఎటువంటి తేడా సంభవించకుండా ఉండేలా మాత్రమే వినియోగించుకోవాలి. ఈ ప్రకారం ఆ మూడు పశ్చిమ నదులపై భారత్ ఎటువంటి ఆనకట్టలు నిర్మించకూడదు. తూర్పు నదులు అయిన రావి, బియాస్, సట్లేజ్‌లను భారత్‌కు కేటాయించారు. ఈ మూడు నదులు పాకిస్థాన్‌లోకి ప్రవేశించేంతవరకు వాటిపై పూర్తి నియంత్రణ భారత్‌కు ఉంటుంది. ఈ నదులలోని ప్రతి చుక్క నీటిని భారత్ వినియోగించుకోవచ్చు. పాకిస్థాన్‌కు ఏ మాత్రం నీరు ప్రవహించకుండా చేసేందుకు కూడా భారత్‌కు హక్కులు ఉన్నాయి. పాకిస్థాన్‌కు ఆ నదులు ప్రవహించకుండా భారత్ అడ్డుకున్నా అది ఐడబ్ల్యుటి ఉల్లంఘన కిందకు రాదు. సింధు నదీపరివాహక ప్రాంతం నాలుగుదేశాల%-% పాకిస్థాన్, భారత్, చైనా, అఫ్ఘానిస్తాన్%-%లో 1.14 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నది. సింధు ఆయకట్టులో నివసిస్తున్న మొత్తం జనాభా 2025లో 320మిలియన్లు. 2050 సంవత్సరం నాటికి ఈ జనాభా 380 మిలియన్లకు పెరగవచ్చని అంచనా. ఈ జనాభాలో 110 మిలియన్ (35శాతం) భారత్‌లో ఉండగా 195 మిలియన్ (61శాతం) పాకిస్థాన్‌లో ఉన్నారు.

మిగతా 4శాతం మంది అఫ్ఘానిస్తాన్‌లో ఉన్నారు. చైనా పరిధిలో ఉన్న జనాభా సంఖ్య ఉపేక్షింపదగినది. పాకిస్థాన్ జనాభాలో 80 శాతం మంది, భారత్ జనాభాలో 8 శాతం మంది సింధు నదీపరివాహక ప్రాంతంలోనే నివసిస్తున్నారు. సింధు బేసిన్‌లో లభ్యమయ్యే మొత్తం ఉపరిత జలాల పరిమాణం 239 బిలియన్ క్యూబిక్ మీటర్లు (బిసిఎమ్). ఇందులో తూర్పు నదుల నుంచి ప్రవహించేది 73.3 బిసిఎమ్‌లు. ఈ జలాలపై భారత్‌కు సంపూర్ణ హక్కులు ఉన్నాయి. వివిధ ప్రాకృతిక కారణాల వల్ల భారత్ ఈ జలాలను పూర్తిగా వినియోగించుకోలేకపోతోంది. కేవలం 46 బిసిఎమ్‌లను మాత్రమే వినియోగించుకోగలుగుతుంది. భారత్ తన అవసరాలకు తగ్గట్టుగా ఈ నీటిని వినియోగించుకోవచ్చు. అయితే కేవలం 16.3 బిసిఎమ్‌లను మాత్రమే నిల్వచేసుకోగల సామర్థ్యం మాత్రమే కలిగి ఉంది. మిగతా జలాలు పాకిస్థాన్‌లోకి ప్రవహిస్తున్నాయి. వాటిని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉన్నది. అయితే వాటిని నిల్వ చేసుకునే సామర్థ్యం భారత్‌కు లేదు. పాకిస్థాన్‌కు కేటాయించిన పశ్చిమ నదుల నుంచి లభ్యమయ్యే సగటు నీటి సామర్థ్యం 165 బిసిఎమ్. ఐడబ్ల్యుటి ప్రకారం వాటిని సంపూర్ణంగా వినియోగించుకునే హక్కు పాకిస్థాన్‌కు ఉన్నది. తన భూభాగాల గుండా ప్రవహించే ఈ పశ్చిమ నదుల నీటిని మళ్లించేందుకుగానీ, నిల్వచేసుకునేందుకుగానీ భారత్‌కు హక్కు లేదు. ఐడబ్ల్యుటి ఇప్పటికే అంతర్జాతీయ అంశమయింది. పాకిస్థాన్ దాన్ని తన ప్రచారానికి, ఉగ్రవాదంపై చర్చను దారి మళ్లించేందుకు పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటుంది. సాయుధ సంఘర్షణ కాలంలో నదీజలాల పరిరక్షణ విషయమై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నిర్వహించిన ఒక సమావేశంలో భారత రాయబారి మాట్లాడుతూ సింధునది ఎగువ ప్రాంత దేశంగా భారత్ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వస్తోందని పునరుద్ఘాటిస్తూ ఐడబ్ల్యుటి పీఠిక ప్రస్తావించిన 'సుహృద్భావ, స్నేహ స్ఫూర్తిని పాకిస్థానే ఉల్లంఘించిందని విమర్శించారు. ఉగ్రవాదులు తుల్‌బుల్ నేవిగేషన్ ప్రాజెక్ట్‌పై కూడా దాడి చేశారని ఆయన పేర్కొన్నారు. పాక్ ప్రేరేపిస్తున్న ఉగ్రవాదుల వల్ల ఆ ప్రాజెక్ట్ భద్రతకు, ప్రజల ప్రాణాలకు రక్షణ కొరవడుతోందని భారత రాయబారి అన్నారు. అదే సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి సైమా సలీమ్ మాట్లాడుతూ పాకిస్థాన్‌లో 24కోట్ల ప్రజలకు ప్రాణరక్షకంగా ఉన్న సింధుజలాల ప్రవాహానికి భారత్ అవరోధాలు కల్పిస్తోందని అంటూ, 'నీరే ప్రాణం. అది సమరాయుధం కానేకాదు' అని వ్యాఖ్యానించారు. చెప్పవచ్చినదేమిటంటే ఐడబ్ల్యుటి భవిష్యత్తును న్యూఢిల్లీలో నిర్ణయించేందుకు ఆస్కారం లేనేలేదు. అంతర్జాతీయ వేదికలలోను లేదా అంతర్జాతీయ న్యాయస్థానంలో దానిపై విస్తృత చర్చల ద్వారా అది నిర్ణయమవుతుందనేది స్పష్టం. సింధు వివాదానికి ఇటువంటి పరిష్కారం కోసమే పాకిస్థాన్ సకల ప్రయత్నాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రఘాతుకానికి మొదటి ప్రతిస్పందనగా సింధు నదీజలాల ఒప్పందం అమలును నిలిపివేస్తామని భారత్ ప్రకటించింది. 2016లో కూడా భారత్ ఇటువంటి హెచ్చరికే చేసింది. అయితే అప్పుడుగానీ, ఆ తరువాత గానీ ఏమీ జరగలేదు. తమ పోరాటం ఉగ్రవాదుల నిర్మూలనకేనని భారత్ పదేపదే చెప్పుతుండగా ఐడబ్ల్యుటి అమలును నిలిపివేయడం తమ ప్రజలను అకారణంగా శిక్షించడమేనని పాకిస్థాన్ ఆక్రోశిస్తోంది. ఆపరేషన్ సిందూర్ పూర్వాపరాలను ప్రపంచ దేశాల నాయకులకు వివరించేందుకు మోదీ సర్కార్ పంపించిన భారత పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలు ఐడబ్ల్యుటి అమలు నిలిపివేత విషయంలో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో ఇబ్బందుల నెదుర్కొన్నాయి. అంతర్జాతీయ పర్యవసానాలను ఉపేక్షించి పాకిస్థాన్‌కు ప్రవహించే సింధు జలాలను నిలిపివేసేందుకు భారత్ దృఢంగా నిర్ణయించుకుందనే అనుకుందాం. ఆ నిర్ణయాన్ని అమలుపరచడం సాధ్యమవుతుందా? సింధునదిపై భారత ప్రభుత్వ నివేదిక ఒకటి ఇండస్ బేసినులో సగటు నీటి లభ్యత 73 బిసిఎమ్ (బిలియన్ క్యూబిక్ మీటర్లు) పేర్కొంది. ఉపయోగించుకోగల మొత్తం ఉపరితల జలాల లభ్యత 46 బిసిఎమ్ అని, ప్రస్తుత 'లైవ్ స్టోరేజి కెపాసిటీ' 16.3 బిసిఎమ్ అని ఆ నివేదిక పేర్కొంది. ఈ అంకెలు అన్నీ భారత్‌కు కేటాయించిన తూర్పు నదులకు సంబంధించినవి. లభ్యమయ్యే మొత్తం నీటిని పూర్తిగా నిల్వ చేసుకోవాలంటే భారత్ కనీసం భాక్రానంగల్ స్థాయి భారీ ప్రాజెక్టులు ఒకటి కాదు, రెండు కాదు, మూడు నిర్మించుకోవలసి ఉంటుంది.

కేవలం తూర్పు నదుల నుంచి నీరు పాకిస్థాన్‌కు ప్రవహించకుండా నిలిపివేసేందుకే అంత ఖర్చుచేయవలసి ఉంటుంది. మరి పశ్చిమ నదుల నుంచి లభ్యమయ్యే నీటిని

## బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని ప్రకటించడం బీసీలకు చేస్తున్న అన్యాయమని భారాస నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానితో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లపై బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తోందని దుయ్యబట్టారు. బిల్లును కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అక్కరకు రాని పదవులే బీసీలకు ఇస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

## ఇండియాలో లిక్కర్ తాగే టాప్ 10 రాష్ట్రాలు ఇవే..

మొదటిపేజీ తరువాయి

NFHS (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-) నివేదిక ప్రకారం ..మద్యం సేవించే 10 రాష్ట్రాలైన అరుణాచల్? ప్రదేశ్, తెలంగాణ ,సిక్కిం, గోవా, మణిపూర్, జారండ్, ఛత్తీస్ ఘడ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాలు మద్యంసేవించే రాష్ట్రాలుగా టాప్ టెన్ జాబితాలో ఉన్నాయి.

అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాల్లో అరుణాచల్ ప్రదేశ్ పేరు మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 52.7 శాతం మంది పురుషులు.. 24.2 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో తెలంగాణ ఉంది. 43.3 శాతం మంది పురుషులు.. 6.7 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. వీరిలో 13.7 శాతం మంది నిత్యం మద్యం సేవిస్తున్నారు.

మూడో స్థానంలో ఉన్న సిక్కింలో 39.8 శాతం మంది పురుషులు.. 16.2 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. NFHS విడుదల చేసిన ఈ జాబితాలో నాలుగో స్థానంలో గోవా ఉంది. 36.9 శాతం మంది పురుషులు.. 5.5 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. . వీరిలో నిత్యం తాగేవారి సంఖ్య 6 శాతం మంది ఉన్నారు.

5వ స్థానంలో మణిపూర్ ఉంది. ఇక్కడి జనాభాలో 37.5 శాతం మంది పురుషులు.. 0.9 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. ఇక జారండ్ ఆరో స్థానంలో ఉన్న జనాభాలో దాదాపు 35శాతం మంది పురుషులు.. 6.1 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. . ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం 7వ స్థానంలో ఉంది. 34.8 శాతం మంది పురుషులు.. 5 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నివేదిక తెలిపింది.

ఇక 8వ స్థానంలో ఉన్న త్రిపురలో పురుషులు 33.1 శాతం మంది.. స్త్రీలు 6.2 శాతం మంది లిక్కర్ తాగుతున్నారని ఓ నివేదిక ద్వారా తెలుస్తుంది. తొమ్మిదవ స్థానంలో హిమాచల్ ప్రదేశ్ 31.9 శాతం మంది పురుషులు.. 6.2 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు. మేఘాలయలో దాదాపు 10 శాతం మంది మద్యం సేవిస్తున్నారు. 32.4 శాతం మంది పురుషులు.. 1.5 శాతం మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నారు.

## నీట్‌లో మంచి ర్యాంకు రాలేదని యువతి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి



వెల్దండ: నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం నారాయణపూర్ తండాలో విషాదం చోటు చేసుకుంది. నీట్‌లో మంచి ర్యాంకు రాలేదని యువతి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తండాకు చెందిన ఇస్లావత్ శ్రావణి (19) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శనివారం విడుదలైన నీట్ ఫలితాల్లో మంచి ర్యాంకు రాకపోవడంతో మనస్తాపానికి గురైంది. కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లిన సమయంలో బలన్మరణానికి పాల్పడింది. శ్రావణికి రెండో ప్రయత్నంలోనూ నీట్‌లో మంచి ర్యాంకు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకుందని స్థానికులు తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

మొదటిపేజీ తరువాయి

అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది.

రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

## సీఎం రేవంత్‌రెడ్డితో కేంద్రమంత్రి జయంత్ చౌదరి భేటీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరి హామీ ఇచ్చారు. కౌశల్ మందన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన కేంద్రమంత్రి .. సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి అభినందించారు.

## నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

## బనకచర్ల .. రాజకీయాలకు తావులేకుండా కృషి చేస్తే తోడుగా ఉంటాం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గోదావరి-బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ సమావేశమయ్యేలా చూడాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు కోరారు. వీలైనంత త్వరలో అఖిలపక్ష సమావేశం, శాసనసభ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సాగునీటికి సంబంధించిన అంశాలపై ఉత్తమ్‌కు హరీశ్‌రావు లేఖ రాశారు.

"రాష్ట్ర తాగునీటి అంశాలపై అందరి అభిప్రాయాలతో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకువాలి. గోదావరి-బనకచర్లతో తెలంగాణ వాటాకు గండిపడే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వలేదు. బనకచర్లకు కేంద్రం అనుమతిస్తే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయి. రాష్ట్ర ప్రాజెక్టులకు కేటాయించిన 969 టీఎంసీలపై హక్కులు ఇంకా సాధించుకోలేదు. ఏపీ చేపట్టే ఏ కొత్త ప్రాజెక్టుకైనా అనుమతిస్తే అది ఆత్మహత్య సదృశ్యమే అవుతుంది. బనకచర్లతో ఏపీ 200 టీఎంసీలను తరలించాలని చూస్తోంది. కృష్ణాలో 112.5 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరాలి. ఈ వాటాకు ఏపీ అంగీకరిస్తే బనకచర్లను పరిశీలించవచ్చని ఇంజినీర్లు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. రాజకీయాలకు తావులేకుండా కృషి చేస్తే ప్రభుత్వానికి భారాస తోడుగా ఉంటుంది"అని హరీశ్ రావు తెలిపారు.

## నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు!

ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ పురాతన వంతెన కుప్పకూలింది.

పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది.

పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు.

ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చింఛ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.





## జగన్ క్షమాపణ చెప్పాల్సిందే.. మచిలీపట్నంలో మహిళల నిరసన ప్రదర్శన

మచిలీపట్నం: కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మహిళలు కదం తొక్కారు. దేవతల రాజధాని అమరావతిపై మాజీ సీఎం జగన్ తన సొంత మీడియాలో చేస్తోన్న విష ప్రచారాన్ని నిరసిస్తూ నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. తెలుగు మహిళా విభాగం జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి లక్ష్మీటాకీస్ వరకు వందలాది మంది మహిళలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం లక్ష్మీటాకీస్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా తెలుగు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత మాట్లాడుతూ.. అమరావతి మహిళలను కించపర్చేలా కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజుతో మాట్లాడించిన జగన్, భారతీరెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను దేవతలుగా భావించే మన దేశంలో జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.



# ఘనంగా రావుల రాంరెడ్డి జన్మదిన వేడుకలు

**- అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ**

**- పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్**





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్15 :**
మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు, మండల కేంద్రంలోని రావుల రాంరెడ్డి నివాస గృహంలో ఆదివారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే,ఉప సభాపతి డాక్టర్ రామచంద్రనాయక్,మాజీ ఎమ్మెల్యే, ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం సురేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెప్టెన్ లక్ష్మీకాంత్ రావు ,మాజీ ఎమ్మెల్యే సతిష్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్,మాజీ జడ్పీటీసీ మూల మురళీధర్ రెడ్డి,మాజి జిల్లా పరిషత్ ఛైర్మన్ మెరుగు సత్యనారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము రామచంద్ర రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రావుల రాంరెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ఆయన నివాస గృహంలో ఆయన తొంభై వ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు ఈ సందర్భంగాడోర్నకల్ ఎమ్మెల్యే,డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ జీవితాంతం ప్రజలతో మమేకమై. నిస్వార్ధ సేవకునిగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మహోన్నత మూర్తి రావుల రాంరెడ్డి అని అన్నారు.సదా ప్రజల సేవకై వారు చేసిన కార్యక్రమాలు గొప్పవని ఎమ్మెల్యే కీర్తించారు. వారి అడుగు జాడల్లో పయనిస్తున్న మనం వారు కార్యక్రమంలను విజయ వంతం చేసేందుకు సిద్ధం అని పలికారు. రాబోయే యే ఎన్నికైన వారి విజయానికి కృషి ఉంటుందని అభిమానులు తెలిపారు. రాంరెడ్డి జన్మదిన వేడుకసందర్భంగాఅభిమానులు కార్యకర్తలు, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించి వారి దీవెనలు అందుకున్నారు. తొర్రూరు డిఎస్పి, సీఐ, తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రావుల రాంరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా అభిమానులకు, కార్యకర్తలకు, పార్టీ కార్యకర్తలకు, భోజనాలు ఏర్పాటు చేశారు. రావుల రాంరెడ్డి జన్మదిన సందర్భంగాప్రముఖులు ఆయనకు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు.

# 11 రోజులపాటు సామవేద పారాయ" మహా యజ్ఞం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 15 :**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ రెవెన్యూ శివారులో గల వైదిక ధ్యాన యోగ కేంద్రంలో విశ్వశ్రేయస్సు, లోక కళ్యాణార్థమై ద్విఅష్టోత్తర సహస్ర గాయత్రీ మరియు మృత్యుంజయ సహిత సామవేద పారాయణ మహా యజ్ఞాన్ని తేది:15-06-2025 ఆదివారం నుండి తేది:25-06-2025 బుధవారం వరకు శాస్త్రోక్తంగా శ్రీ శ్రీ శ్రీ శ్రీధరానంద భారతీ స్వామి, శ్రీ శ్రీ శ్రీ వేద పునీతానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారి అనుయాయుడు, ధర్మ ప్రచారకులు కంకణాల రాజేశ్వర్ ఆదివారం విలేఖరులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం 4:30 నుండి 8 గంటల వరకు యజ్ఞం నిర్వహిస్తారని అన్నారు. తేది:25-06-2025 జేష్ఠ అమావాస్య బుధవారం రోజున ఉదయం పూర్ణాహుతి ఉంటుంది. యజ్ఞము ఉత్తమోత్తమ కార్యము. స్వర్గం కావాలంటే యజ్ఞం చేయాలి అని కంకణాల రాజేశ్వర్ అన్నారు. సామూహిక ఆధ్యాత్మిక భజనలు, ఆధ్యాత్మిక సందేశాలు కూడా ఉంటాయి. యజ్ఞ కార్యంలో పాల్గొనే భక్తులకు ఉదయం అల్పాహారము,2 పూటల అన్న ప్రసాదం ఉంటుంది అని తెలిపారు. ఈ మహత్తర యజ్ఞంలో పాల్గొనదలచిన దంపతులు 8885558865, 9000751090,9440679137 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి ఆసక్తిగల కార్యసాధకులు, భక్తులు,భారీ సంఖ్యలో పాల్గొని సామవేద పారాయణ మహా యజ్ఞాన్ని దిగ్విజయం చేయాలని ధర్మ ప్రచారకులు కంకణాల రాజేశ్వర్ కోరారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**- కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 15:**
నిజామాబాద్ జిల్లాలోని కార్మిక సంఘాల సమావేశం కోటగల్లి, ఎన్ ఆర్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జీ. భూమయ్య లు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పొరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఏఐసిసిటీయూ జిల్లా అధ్యక్షులు కాజా మొయినుద్దీన్, నాయకులు భూమేష్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# 17న లేబర్ ఆఫీస్ కమిషనర్ కార్యాలయం ముందు భవనిర్మాణ కార్మికుల ధర్నా



**బోథ్ (మన వెలుగు) జూన్ 15 :**
ఏఐటీయూసీ భవనిర్మాణ.. కార్మిక.సంఘం అనుబంధం... ఏఐటీయూసీ జిల్లా...సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య గారు భవన నిర్మాణ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఆదివారం రోజున విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈనెల 17వ తేదీన మంగళవారం లేబర్ ఆఫీస్ కమిషనర్ కార్యాలయం ముందు భవనిర్మాణ కార్మికుల ధర్నా నిర్వహించడం జరుగుతది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మన భవన నిర్మాణ కార్మికులకు తెలియజేయునది ఏమనగా భవనిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ఉన్నవారికి బెన్ఫిట్ ప్రమాద మరణం సహజ మరణం దెబ్బలు తగిలిన క్లైమేలను ఇన్సూరెన్స్ రంగానికి అప్పజెప్పాలని లేబర్ డిపార్ట్మెంట్ భావిస్తున్న అందున దానికి నిరసనగా ఈ నెల 17వ తేదీన మంగళవారం ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని రాష్ట్ర హైదరాబాదులోని ఏఐటీయూసీ అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం సంఘానికి ముఖ్యఅతిథిగా మన సిపిఐ కామ్రేడ్ కూనమనేని సాంబశివరావు ఈ ధర్నాకు మద్దతు తెలపడానికి వస్తున్నారు. అదేవిధంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, హాజరవుతున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజంగుల రాజు, సమావేశానికి వస్తున్నారు కాబట్టి ఈ ధర్నా అధిక సంఖ్యలో విజయంతను చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహకారసి పిలుపు జరిగింది సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య ఇచ్చోడ మండల కార్యదర్శి భవన నిర్మాణ కార్మికులకువివరించడం జరిగింది.

# ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చెయ్యండి.

## అఖిలపక్ష నాయకుల పిలుపు



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 15 :**
ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తేదీ 17జూన్ నాడు నిర్వహించే ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు గోడపత్రికను విడుదల చెయ్యడం జరిగింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్,సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు అనురాధ,శివబాబు, మాస్ లైన్ కార్యదర్శి ప్రవీణ్,సిపిఎం నాయకులు అంజయ్య,సత్యం, స్వాతి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మావోయిస్టు లను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగాగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమే నని,చర్చలు జరుపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమాని,ఇతర దేశాలతో చర్చలు జరుపడానికి సిద్దమైన ప్రభుత్వం,స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నీతిని తెలియచేస్తుందని, ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు లను అంతం అనే పేరుతో ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధరదత్తం చెయ్యడేమనని పర్యావరనం ను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందే నని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలాని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,వంశీ, జంబూ,లక్ష్మి,సిపిఎం నాయకులు శ్రీను,కరుణాకర్,ఎమ్ డి బాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గౌడ సంఘం హాస్టల్లో వసతితో పాటు ఉచిత విద్యకు సహకారం

**- గౌడ సంఘం విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలి**

**- గోపా రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు డా.బండి సాయాగౌడ్**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 15 :**
నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గౌడ అఫీషియల్స్, అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థిని విద్యార్థులకు టెన్త్,, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయా గౌడ్ హాజరై మాట్లాడుతూ గౌడ సంఘం విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉత్తమంగా చదివి ఆర్థిక పరిస్థితి బాగాలేని పేద విద్యార్థులకు గౌడ సంఘం హాస్టల్లో వసతితో పాటు ఉచిత విద్యకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మారయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువాలని, గౌడ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. అనేక మంది గౌడ విద్యార్థులకు సహాయ సహకారుల అందించానని, భవిష్యత్తులో గౌడ పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ కార్యక్రమాలు అందించడానికి ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ గౌడ్, ఎస్ ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మారయ్య గౌడ్, సత్య గౌడ్, గోప నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ గౌడ్,వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మండలాల్లో ఆధార్ సేవలు నిలిపివేత

**- డిపాజిట్ రద్దు,నూతన కిట్ల కోసం నిర్వాహకుల డిమాండ్.**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 15 :**
తెలంగాణలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఆధార్ సేవలు గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. ఈడిఎస్-మీసేవ ద్వారా టీజీటీఎస్ ను ఆధార్ సేవా ప్రదాత ( ఏ ఎస్ పి ) గా నియమించగా, ఇకపై శాశ్వత నమోదు కేంద్రాల (ఏఎస్పి ) నిర్వహణ బాధ్యతను టీజీటీఎస్ స్వీకరించనుంది. టీజీటీఎస్ ఆదేశాల మేరకు, ప్రస్తుతం సేవలందిస్తున్న పి ఈ సి ఆపరేటర్లు "ఇన్-హౌస్ మోడల్" కింద పనిచేయడానికి అంగీకరిస్తూ,




అండర్‌టేకింగ్ లేఖతో పాటు 2,00,000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను భద్రతా డిపాజిట్‌గా "ది కమీషనర్, ఈడిఎస్-మీసేవ, హైదరాబాద్" పేరిట టీజీటీఎస్ కార్యాలయానికి సమర్పించాలి. ఈ ప్రక్రియను జూన్ 10, 2025 నాటి లేఖ తేదీ నుండి 10 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గడువులోగా అండర్‌టేకింగ్ సమర్పించని లేదా డిపాజిట్ చేయని పక్షంలో పిఇసి సేవా బాధ్యతలు రద్దు అవుతాయని టీజీటీఎస్ స్పష్టం చేసింది. అయితే, నూతన మండలాల్లోని మీసేవ నిర్వాహకులు ఈ డిపాజిట్ విధానంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన ఆధార్ కేంద్రాల ఏర్పాటు కోసం తాము ఇప్పటికే లక్షల రూపాయలు వెచ్చించి ల్యాప్‌టాప్‌లు, ఐరిష్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు వంటి పరికరాలను కొనుగోలు చేశామని, కొత్త గదులను కూడా ఏర్పాటు చేసుకున్నామని వారు వెల్లడించారు. రెండు సంవత్సరాలుగా ఆధార్ సేవలు నిలిచిపోయిన తమ మండలాలకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని, డిపాజిట్ లేకుండానే కొత్త కిట్‌లను అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇది ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి ఎంతగానో సహాయపడుతుందని వారు పేర్కొంటున్నారు. ఈ సమస్యను ఈఎస్డి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, అలాగే తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ (టీఎంఓఏ) రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే లక్ష్మీనారాయణ టీఎంఓఏ రాష్ట్ర కమిటీ... తరపున సమస్యను పరిష్కరించాలని మీసేవ నిర్వాహకులు కమిషనర్ కోరుతున్నారు.

# మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలుగా నడికట్ల రోజా నియామకం

**- నియామక పత్రాన్ని అందజేసిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 15 :**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ బిజెపి దుండిగల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు గా నడికట్ల రోజాను నియమించారు. శనివారం గండి మైసమ్మ బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ సమావేశంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా



నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నడికట్ల రోజా మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం తనకి ఎంతో సంతోషంగా ఉందని, తనకిచ్చిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆకుల విజయ్, రెడ్డం రాజేశ్వరి, వెంకటేష్ నాయక్, ఆంజనేయులు, విగ్నేష్ చారి, ఆకుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఇసుక రవాణాలో మాయాజాలం

**- డి డి ఒక చోటికి అన్లోడింగ్ మరోచోటికి**
**- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

**పినపాక (మన వెలుగు) జూన్ 15 :**
పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక మాఫియా ఆగడాలు ఒక డిడి మూడు ట్రిప్పులుగా ఎక్కువ బ్రాకెట్స్ తో ఆరు వేలు గా టిఎండిసి అధికారుల సాక్షిగా మాఫియా ఆగడాల పై వెల్లువెత్తుతున్న విమర్శలు దీనికి తోడు సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టుగా ఉంది ఇసుక రీచ్ ల నిర్వాహన చేస్తున్న బినామీల పరిస్థితి. పేరుకే గిరిజన సొసైటీల ద్వారా ఇసుకరీచులు ప్రభుత్వం అప్పగించినప్పటికీ పెత్తనం మొత్తం బినామీదారులే చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనేక పంచాయతీలో గోదావరి నది నుండి బయటకు వెళుతున్న ఇసుకలో అనేక మాయాజాలాలు వెలుగు చూస్తున్నట్లు




తెలుస్తోంది. గిరిజన సొసైటీల మాటున బినామీ దారులు చొరబడి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. సంబంధిత శాఖ అధికారుల కన్నుగప్పి ఇసుక బినామీదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారని పలువురు అంటున్నారు. నిబంధన ప్రకారమే ఇసుక రవాణా కొనసాగుతుందని చెబుతూనే నిబంధనలకు నీళ్లు చల్లి చీకటిమాటిన ఇసుక వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. సాధారణంగా గోదావరి నుండి ఇసుకను తీసుకెళ్లేందుకు తప్పనిసరిగా లారీలకు డీడీలు తీయాల్సిన అవశ్యకత ఉంది. అయితే డిడిలు అయితే తీస్తున్నారు గాని ఈ డిడి ల మాటున కూడా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని విమర్శలున్నాయి. ఓ డి డి ఉన్న లారీకి ఇసుక లోడ్ చేసి ఆ లారీని ఇసుక రీచ్ పరిసర ప్రాంతాల్లో సుమారు 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలలో అన్లోడింగ్ చేసి మరల అదే లారీ ఇసుక రీచ్ కు చేరుకొని లోడ్ చేసుకొని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ ఇసుక రవాణా పై ప్రత్యేకమైన దృష్టి సారిస్తే అనేకమైన ఆసక్తికర అంశాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు.

# డాక్టరేట్ సాధించిన గిరి పుత్రుడు చందర్



రత్య తండా వాసుకి డాక్టరేట్ అభినందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీశాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన రమావత్ చందర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందారు.ఆదివారం డాక్టరేట్ సాధించిన చందర్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా చందర్ ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాకు చెందిన చందర్ డాక్టరేట్ పొందడం అభినందనీయమని ఆయన అన్నారు.కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరుపేద కుటుంబంలో జన్మించిన చందర్ డాక్టరేట్ సాధించారని ఆయన అన్నారు.చందర్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.రత్య తండలో మొదటి డాక్టరేట్ పొందిన చందర్ అని ఆయన తెలిపారు.

# వృత్తి దారులకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు చెల్లించాలి

**జూన్ 17న ఛలో ఇందిరాపార్క్ ధర్నాని జయప్రదం చేయండి**

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 15 :**
గత ప్రభుత్వం రాష్ట్రంలోని రజకులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే నేడు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఉన్న సర్కారు గత పదిహేను నెలలుగా బకాయిలు చెల్లించడం లేదని అందుకే ఈ నెల17 న నగరంలోని ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామి రజక వృత్తి దారుల సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం నాడు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల లో ధర్నాకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రజక వృత్తి దారుల సంఘం



మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబే చక్రపాణి మాట్లాడుతూ కులవృత్తులను అర్ధికంగా అందుకునేందుకు గాను గత ప్రభుత్వం రజక వృత్తి దారులకు ఉచిత విద్యుత్ అందించారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత పదిహేను నెలల నుండి విద్యుత్ చార్జీలు చెల్లించడం లేదని దాంతో విద్యుత్ అధికారులు వృత్తి దారులపై వత్తిడి తెస్తున్నారని కొన్ని చోట్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. రజకుల సమస్యలపై ఈ నెల17 న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆ ధర్నాకు రజకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల అద్యక్షుడు అంబే శ్రీనివాస్, చెంగిచెర్ల కార్యదర్శి, అంబే కృష్ణ,నరసింహ, యాదయ్య, మల్లేష్, చందర్, రమేష్, నవీన్ కుమార్, కోశాధికారి మహేష్,రాజు, రమేష్, లక్ష్మి ,పద్మ, స్నేహ, నాగరాణి, గోకుల్,కవిత,నాగమణి,పల్లవి, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్ సర్వీసులు పునరుద్ధరించాలి



కళాశాలల, పాఠశాలల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలి బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేటికీ విద్యార్థులకు బస్ సర్వీసులు పునరుద్ధరించక పోవడం చాలా బాధాకరమని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ....... సోమవారం నుంచి విద్యార్థులకు బస్ సర్వీసులు పునరుద్ధరించాలి అని ఆర్టీసీ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.కళాశాలల, పాఠశాలల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలి అని ఆయన కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆర్టీసీ అధికారులు చూడాలని ఆయన కోరారు.బస్సు పాస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అయన హెచ్చరించారు.

# చిలుకూరులో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిడమానూరు వంశీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని గ్రామ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం సుమారు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, సొసైటి ఛైర్మెన్ కోట వెంకటకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, ఆవుల కిరణ్, సూర్యదేవర కోటేశ్వరరావు, సూర్యదేవర హనుమంతరావు, రాయల ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, బండారు మల్లికార్జునరావు, చపలమడుగు రాములు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం

**- తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ వాహజ్ అలీ ఈ ఎన్నికలకు ముఖ్య అతిథి**
**- అధ్యక్ష కార్యదర్శులుగా అజ్మత్ ఖాన్, వినోద్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 15**
నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ వాహజ్ అలీ ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ తమ సంఘానికి గుర్తింపునిచ్చిందని ఆయన వెల్లడించారు. అయితే నిజామాబాద్ జిల్లా నుంచి గత ఐదు సంవత్సరాలుగా ఎంతోమంది క్రీడాకారులను టైక్వాండో క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిజామాబాద్ జిల్లా




క్రీడాకారులను తీర్చిదిద్దాలని నూతన కార్యవర్గాన్ని సూచించారు. టైక్వాండో క్రీడారంగాభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలను నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ కు ఎల్లవేళలా అందిస్తామన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వహాజ్ అలీని ఘనంగా సత్కరించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్గా ఫుట్బాల్ కోచ్ జి. నాగరాజు వ్యవహరించారు. ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా అబ్దుల్ ఉమర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జి. వెంకటేశ్వరరావు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి. ఎస్. జయపాల్




తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం

టైక్వాండో అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గంలో చైర్మన్ గా డాక్టర్ రమేష్ పవర్, అధ్యక్షునిగా మహమ్మద్ అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా వినోద్ నాయక్, కోశాధికారిగా వినోద్, ఉపాధ్యక్షులుగా వాగ్మా రే సుభాష్, శ్యామ్, మంజునాథ్, వినోద్ రెడ్డి, రాము, సంయుక్త కార్యదర్శులుగా ప్రశాంత్ కుమార్, బుచ్చన్న, మురళి, వినోద్, ప్రవీణ్, సంతోష్ లను నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే పూర్తి కార్యవర్గాన్ని త్వరలో నియమిస్తానని అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ వెల్లడించారు.

# వగ్గు చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు ఘనంగా జరుపుకున్న పార్టీ శ్రేణులు మరియు స్నేహితులు



తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా వారి నివాసంకు వెళ్లి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారి మిత్రులు లాఫింగ్ క్లబ్ స్నేహితులు ఏ సి పి వెలగల ఉమేందర్ చర్లపల్లి జైల్ ఆఫీసర్ మేడిగ. భిక్షపతి, ప్రొఫెసర్ డాక్టర్ అయిల చంద్రయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కలువల శ్రీనివాస్, గవర్నమెంట్ హైస్కూల్ హెడ్ మాస్టర్ చిలుగ. శ్రీనివాస్, అడ్వకేట్ కటకం. శ్రీనివాస్, రైల్వే కాంట్రాక్టర్ లక్ష్మణ్ గౌడ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఇసుక వ్యాపారుల అక్రమ డంపులు

**- కన్నెత్తి చూడని అధికారులు**
**- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు**



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్15 :**
అక్రమ ఇసుక రవణాకు ప్రభుత్వ కొరడా జూలిపిస్తున్న క్షేత్ర స్థాయిలో అందుకు విరుద్ధంగా ఉంది, అధికారుల, అండాచూసుకొనినా లేదా రాజకీయ నాయకుల అండా చూసుకొనా ఏది ఏమైనా అక్రమార్కులు నీటి వనరులను కొల్ల గొడుతూ అక్రమ ఇసుక రవాణా ను చేపడుతున్నారు జిల్లా లోని నరసింహులు పేట మండలం కౌసల్య దేవి పల్లి ఆకేరు వాగు నుండి ఇసుకను రాత్రి బావుల్లు ఇసుకను తొడి కౌసల్య



దేవిపల్లి,గుండంరాజు పల్లి,గ్రామ శివార్లలో ఇసుకను డంపుచేసి వివిధ సందర్భాలలో ఇసుకను తరలిస్తున్నారు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు,రాత్రి 10గంటల నుండి ఉదయం నాలుగు గంటల వరకు ఇసుకాసురులు ఇసుకను పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు,ఏది ఏమైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇసుక తరలించే ట్రాక్టర్ల శబ్ధాల నుండి కాపాడాలని సంబధిత గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు

# మొక్కలు నాటిన భారతీయ జనతా పార్టీ నాయకులు



**బోథ్ (మన వెలుగు) జూన్ 15 :**
భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు చెట్లు నాటరు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తహరే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీమిరెడ్డి బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ కదం బాబారావు నాయకులు తులసి రామ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



ఎస్సీ కాలనీ 12వ వార్డులోని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి సుధాకర్ గారి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ బాబు. బ్లాక్ కాంగ్రెస్ చావా వేణు.వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పారుపల్లి విజయ్ చెరుకూరి నాగార్జున శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్.రంగా శ్రీను టీవీ రెడ్డి కోన ధని కుమార్ కోట వెంకటకృష్ణ. అద్దంకి రవికుమార్ మునుగోటి వెంకటేశ్వరరావు జహంగీర్ బుల్లెద్దుల రాజేందర్ 12వ డివిజన్ అధ్యక్షుడు గద్దల విజయ్ 11వ డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబురావు స్టైఫీ తదితర ముఖ్య నాయకులు పాల్గొని జన్మదిన వేడుకలు తెలియజేశారు




# అంతా శివలీల

వినపడనివాడికి విన్నపాలెందుకు? వీళ్లకి దండాలెందుకు? అంటూ ప్రశ్నించాడు తిన్నడు. దేవుడే లేడని వాదించే అతను గొప్ప శివభక్తుడు ఎలా అయ్యాడో తెలియాలంటే 'కన్నప్ప' చూడాల్సిందే. మంచు విష్ణు ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రమిది. ప్రభాస్, మోహన్‌బాబు, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, కాజల్, శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. మంచు మోహన్‌బాబు నిర్మాత. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శనివారం ట్రైలర్‌ని విడుదల చేశారు. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో తిన్నడుగా మంచు విష్ణు, రుద్ర పాత్రలో ప్రభాస్, శివుడిగా అక్షయ్‌కుమార్ నటించారు. 'ఆ పెద్దోళ్లందరికంటే నేనే పెద్దోడిని....' అంటూ ప్రభాస్, 'నన్ను మించిన శివభక్తుడా?' అంటూ మోహన్‌బాబు, శక్తిమంతమైన తిన్నడు పాత్రలో మంచు విష్ణు చేసిన సందడి ట్రైలర్‌కి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శనివారం కేరళలోని కొచ్చిలో 'కన్నప్ప' వేడుకని నిర్వహించారు.

# బయోపిక్‌లో శ్రద్ధ?



'స్త్రీ' సినిమాలతో సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్. ఈ హారర్ చిత్రాల్లో ప్రేక్షకుల్ని పరుగులు పెట్టించిన ఈ భామకు ప్రస్తుతం అవకాశాలు వరుస కడుతున్నాయి. ఇందులో భాగంగానే 'ఛావా' ఫేమ్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో శ్రద్ధ నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో సందడి చేస్తోంది. జానపద ప్రపంచంలో తనదైన ముద్రవేసిన మహారాష్ట్ర గాయని, నృత్యకారిణి విఠాబాయి నారాయణ్ గావ్‌కర్ జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. "ఈ బయోపిక్ కేవలం ఒక నర్తకి గురించి మాత్రమే కాదు.. ఈ పురుషాధిక్య ప్రపంచంలో సరిహద్దులను చెరిపేసి రాబోయే తరాలకు జానపద కళల గురించి తెలియజేసిన ఒక గొప్ప మహిళ గురించి" అని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# 'కాంతార చాప్టర్ 1'.. పడవ ప్రమాదం జరగలేదు: హొంబలే ఫిల్మ్స్



కన్నడ నటుడు రిషభ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కాంతార చాప్టర్ 1'. ప్రస్తుతం దీని చిత్రీకరణ కర్ణాటకలోని మాణి జలాశయం వద్ద జరుగుతోంది. ఈ సినిమా సెట్‌లో ప్రమాదం చోటు చేసుకుందని.. 30 మంది కళాకారులతో ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని శనివారం సాయంత్రం వార్తలు వచ్చాయి. దీనిపై తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఆదర్శ్ స్పందించారు. ఆ వార్తల్లో నిజం లేదని తెలిపారు. చిత్రీకరణలో భాగంగా జలాశయం వద్ద తాము ఒక సెట్ వేశామని.. గాలి వల్ల అది దెబ్బతిందని పేర్కొన్నారు. ఈ ఘటన జరిగినప్పుడు సెట్‌లో ఎవరూ లేరన్నారు. ఈరోజు యధావిధిగా షూటింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. చిత్రీకరణ జరిగే ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. గజ ఈతగాళ్లు, స్కూబా డైవర్స్ సమక్షంలో షూట్ చేస్తున్నామని తెలిపారు. 2022లో విడుదలైన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషభ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా రూపొందుతోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. అక్టోబర్ నెలలో దీనిని విడుదల చేయాలని టీమ్ భావిస్తోంది.

# హర్రర్-కామెడీపై మరింత హైప్.. ఆసక్తిని రేకెత్తిస్తోన్న రాజాసాబ్ ప్రీ టీజర్..



పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ లేటెస్ట్ మూవీ 'ది రాజా సాబ్'. ఈ సినిమా కోసం ఇండియన్ సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే జూన్ 16న ఉదయం 10 గంటల 52 నిమిషాలకు 'రాజా సాబ్' టీజర్?తో వారి ఆకలి తీర్చనున్నారు మేకర్స్. కానీ, ప్రభాస్ ఫ్యాన్స్.. రేపు రాబోయే టీజర్ కోసం వెయిట్ చేయలేకపోతుండటంతో.. కొంచెమైనా శాంతిపజేయాలని.. ప్రీ టీజర్ రిలీజ్ చేశారు. నేడు జూన్ 15న ప్రీ టీజర్ రిలీజ్ చేశారు.'గాలిలో చల్లదనం...దారిలో ఒక ఉల్లాసం... రేపు ఉదయం 10:52 గంటలకు రెబెల్ వైబ్‌ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి' అని టీజర్?కు క్యాప్షన్ ఇచ్చారు. టీజర్ ఎంటర్‌టైనింగ్?గా, భయానకంగా సాగుతుందని ప్రీ టీజర్ చూస్తే తెలుస్తోంది. గ్రాఫిక్స్ కూడా భారీ స్థాయిలోనే ఉంటుందని అర్థమవుతుంది. ఇది రేపు రానున్న ఫుల్ టీజర్ పై క్యూరియాసిటీ అమాంతం పెంచిసేంది.

**ప్రీ టీజర్**

మారుతి దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్ కోసం.. వేచి ఉండటం దాదాపుగా ముగిసింది. రేపు రానున్న టీజర్ పై ఆసక్తిని రేకెత్తించడానికి మేకర్స్ ప్రీ-టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ లో హీరోయిన్స్.. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ మరియు రిద్ధి కుమార్ పైకి చూస్తున్నట్లు కనిపిస్తారు. ఆ భవనంలో వారు ఏదో అసాధారణమైన విషయం చూసి ఆశ్చర్యపోయినట్లు అనిపిస్తుంది. అయితే, వారు ప్రభాస్‌ను చూస్తున్నారని తెలుస్తోంది. అతను వారి పైన తలక్రిందులుగా కూర్చున్నట్లు కనిపిస్తున్నట్లు అర్థమవుతుంది. ఇకపోతే.. రాజాసాబ్ టీజర్ 2 నిమిషాల 2 సెకన్లు (122 సెకన్లు) ఉంటుందని సమాచారం. అయితే, ఇటీవలే రాజా సాబ్ టీజర్ ఆన్‌లైన్‌లో లీకైన విజువల్స్ అయ్యాయి. నిర్మాతలు తీవ్ర హెచ్చరికలు కూడా జారీ చేశారు.

# ఆ హిట్ మూవీ సీక్వెల్ చేయట్లేదు.. సారీ చెబుతూ హీరో అధికారిక ప్రకటన



మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మార్కో'. ఈ సినిమా సీక్వెల్‌ను ఉద్దేశించి ఉన్ని ముకుందన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. 'మార్కో 2' ఎప్పుడు ఉంటుందంటూ ఓ నెటిజన్ ఇన్‌స్టా వేదికగా కామెంట్ చేయగా ఆయన స్పందించారు. సీక్వెల్ చేయడం లేదన్నారు. కొన్ని కారణాల రీత్యా ఆ ప్రాజెక్ట్‌ను ఆపేసినట్లు పేర్కొన్నారు. "క్షమించండి. 'మార్కో' చిత్రానికి కొనసాగింపుగా పలు ప్రాజెక్ట్‌లు చేయాలనే ఆలోచనను విరమించుకున్నా. ఆ ప్రాజెక్ట్‌పై ఎంతో వ్యతిరేకత వచ్చిన కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నా. 'మార్కో' కంటే భారీ, ఉత్తమ చిత్రాలను మీకు అందించడం కోసం నేను శ్రమిస్తుంటా" అని ఆయన పేర్కొన్నారు.యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'మార్కో' తెరకెక్కింది. హనీఫ్ దర్శకుడు. ప్రతీకారం ప్రధానంగా.. హింసకి పరాకాష్ట అనిపించే సన్నివేశాలతో సాగే కథ ఇది. డబ్బున్న ఓ పెద్ద కుటుంబం, వ్యాపార సామ్రాజ్యం, శత్రువులు, వీళ్ల మధ్యలో ఓ పెంపుడు వారసుడు అనేది ఈ సినిమా నేపథ్యం. గతేడాది డిసెంబర్ నెలలో విడుదలైన ఈ చిత్రం మలయాళంలో విజయాన్ని అందుకుంది. సుమారు రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. తెలుగులోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయగా ఇక్కడి వారిని ఆకట్టుకుంది. ఉన్ని ముకుందన్ నటనను సినీ ప్రియులు మెచ్చుకున్నారు. అయితే, దీనిలో హింస తీవ్ర స్థాయిలో ఉందనే విమర్శలు ఎక్కువగా వచ్చిన విషయం తెలిసిందే.వాటిని ఉద్దేశించి ఉన్ని ముకుందన్ గతంలో స్పందించారు. "మేము అనుకున్న దానిలో కేవలం 30 శాతాన్ని మాత్రమే స్క్రీన్‌పైకి తీసుకురాగలిగాం. హింసను ప్రోత్సహించాలనుకోవడం లేదు. అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో తీర్చిదిద్దాం. మానవ పరిణామంలోనే హింస ఎల్లప్పుడూ భాగమే. నేటి రోజుల్లో ప్రపంచ సినిమాలో హింస, యాక్షన్ భాగమైంది. ప్రేక్షకులు కూడా ఎంతో పరిణతి చెందారు. యాక్షన్ తరహా చిత్రాలను వీక్షించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు" అని ఆయన అన్నారు.